మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition



బద్వేలు 14వ వార్డులో వైఎస్సార్సీపీ అభ్యర్థినిని బెదిరిస్తున్న టీడీపీ అభ్యర్థి



పులివెందులలో వైఎస్సార్సీపీ శ్రేణులపై పోలీసుజులుం.. గాలిలోకి కాల్పులు జరుపుతున్న పోలీసులు



వైయస్సార్ సీపీ నేత వాహనంపై పోలీసులు దాడి



కడపలో వైఎస్సార్సీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలు చించేసిన పచ్చమూకలు

7. స్క్రూటినీ సమయంలో అడ్డగింతలు- నామినేషన్ల తిరస్కరణ

ఉదాహరణ: ప్రొద్దుటూరులో స్క్రూటినీకి వెళ్తున్నవారిపై లాఠీచార్జ్ - అక్టోబర్ 19

పోరెడ్డి నరసింహారెడ్డి నామినేషన్ పరిశీలన కోసం మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్తుండగా టీడీపీ గూండాలు ఆయన పత్రాలను లాక్కున్నారు. వైఎస్సార్సీపీ అభ్యర్థులను లోపలకు వెళ్లనివ్వకపోవడంతో నిరసన జరిగింది. పోలీసుల లాఠీచార్జ్‌లో రాజశేఖర్ అనే కార్యకర్తకు కంటి పద్ధ గాయమైంది.

ఉదాహరణ: రాజంపేటలో నడిగడ్డ రేష్మ నామినేషన్ తిరస్కరణ- అక్టోబర్ 19

మొదట రేష్మ నామినేషన్ సక్రమంగా ఉందని చెప్పిన అధికారులు, రెండు గంటల తర్వాత ఇంటిపన్ను పత్రాల్లో లోపాలంటూ తిరస్కరించారు. ఈ పరిణామాలను చిత్రీకరించిన న్యాయవాది, పాత్రికేయుడి ఫోన్లలో ఆధారాలు తొలగించారు.

ఉదాహరణ: జెడ్పీటీసీ నామినేషన్ల అర్ధరాత్రి తిరస్కరణ - అక్టోబర్ 24–25

ఉద్దేశపూర్వకంగా అధికారులు కొండాపురం, చక్రాయపేట, తొండూరు, పెండ్లిమర్రి, పోరుమామిళ్ల, వీరబల్లి, జమ్మలమడుగు, పల్లూరు, ప్రొద్దుటూరుల్లో వైయస్సార్ సీపీ జెడ్పీటీసీ అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించారు. పత్రాలు సక్రమంగా ఉన్నా అధికార పార్టీ ఒత్తిడితో నిర్ణయం తీసుకున్నారని రవీంద్రనాథ్‌రెడ్డి ఆరోపించారు.

8. నామినేషన్ వేసిన తర్వాత బెదిరింపులు - ఉపసంహరణ ఒత్తిళ్లు

ఉదాహరణ: గంగాదేవి యాదవ్ కుటుంబానికి బెదిరింపులు - అక్టోబర్ 24

కడప 17వ డివిజన్ అభ్యర్థి బండి గంగాదేవి యాదవ్ భర్తకు ఫోన్‌కాల్స్ చేసి అక్రమ కేసుల్లో ఇరికిస్తామని బెదిరించారు. ఈనేపథ్యంలో తమ కుటుంబానికి రక్షణ కోరుతూ ఎస్పీ, ఎస్ఈసీకి ఈమెయిల్ పంపారు.

పులివెందుల అభ్యర్థుల వాహనాల దగ్ధం - అక్టోబర్ 20 రాత్రి-21

వైయస్సార్ సీపీ కౌన్సిలర్ అభ్యర్థులు నిరంజన్‌రెడ్డి, అంజనప్ప ఇళ్ల పై టీడీపీ గూండాలు దాడి చేశారు. లారీ-స్కూటీలకు నిప్పు పెట్టారు.

ఉపసంహరణలపై రవీంద్రనాథ్‌రెడ్డి ఫిర్యాదు - అక్టోబర్ 27

అభ్యర్థులను గంజాయి కేసుల్లో ఇరికిస్తామని, వ్యాపారాలు మూయిస్తామని బెదిరించి పోటీ నుంచి తప్పిస్తున్నారని రవీంద్రనాథ్‌రెడ్డి ఆరోపించారు.

9. వైఎస్సార్‌సీపీ పేరుతో ఇతరులు నామినేషన్లు వేయడం

ఉదాహరణ: జెడ్పీటీసీ నామినేషన్ల జాబితాపై అవినాష్‌రెడ్డి ఫిర్యాదు - అక్టోబర్ 22-23

వైయస్సార్ సీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వకుండా టీడీపీ నాయకులు, గూండాలు అడ్డుకున్నారని వైయస్సార్ సీపీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో టీడీపీ నాయకులు కుట్రలకు తెగబడ్డారు. వైయస్సార్సీపీ పేరుతో టీడీపీ వారితో దొంగ నామినేషన్లు వేయించారు.

టీడీపీ అరాచకాల వల్ల వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు రెండు జెడ్పీటీసీ స్థానాలకే నామినేషన్లు వేయగలిగారని, కానీ అధికారుల జాబితాల్లో తమ పార్టీ పేరుతో మరిన్ని నామినేషన్లు కనిపిస్తున్నాయని అవినాష్‌రెడ్డి ఎస్ఈసీకి ఫిర్యాదు చేశారు. పేర్లు పరిశీలిస్తే టీడీపీ వ్యక్తులుగా తేలిందని, నామినేషన్లకు అడ్డంకులు లేవని చూపించేందుకు ఇలా చేశారని ఆరోపించారు.

మండల స్థాయిలో ఎంపీటీసీ నామినేషన్లలోనూ ఇదే పద్ధతి అనుసరించారు.

10. మొదట పత్రాలు సక్రమమని చెప్పి - తర్వాత లోపాల పేరుతో తిరస్కరణ

ఉదాహరణకు కమలాపురంలో చెక్‌లిస్టుల్లో సంతకాలు చేసిన తర్వాత తిరస్కరణ- అక్టోబర్ 27

అన్ని పత్రాలు ఉన్నట్లు చెక్‌లిస్టుల్లో అధికారులు సంతకాలు చేసినప్పటికీ నామినేషన్లను తిరస్కరించారు. ప్రారంభ స్వీకరణకు, తర్వాత తిరస్కరణకు మధ్య ఎందుకు వ్యత్యాసం వచ్చిందని ప్రశ్నిస్తూ అధికారుల పాత్రపై రవీంద్రనాథ్‌రెడ్డి విచారణకు డిమాండ్ చేశారు.

ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో భారీగా నామినేషన్ల తిరస్కరణ- అక్టోబర్ 28

ఈ మున్సిపాలిటీ లో 88 నామినేషన్లలో ఒక్కటే ఆమోదించి 87 తిరస్కరించారు. ఇది టీడీపీ కూటమి నేతలు, అధికారులు, పోలీసులు కుమ్మక్కై చేసిన కుట్రలకు పరాకాష్ట.





పులివెందులలో ధ్వంసమైన చికెన్ షాపు



పులివెందులలో టీడీపీ మూకలు నిప్ప పెట్టడంతో తగలబడుతున్న వైఎస్సార్సీపీ నేత నిరంజన్‌రెడ్డి లారీ